# ఫిఖ్ హ్ – నాల్గవ స్థాయి

## తెలుగు

# منهج الفقه - المستوى الرابع

## لغة التلغو

**అనువాదం :** షేఖ్ అబ్దుర్రబ్, సయ్యిద్ యూసుఫ్ పాషా

ترجمة: شيخ عبدالرب و سيد يوسف باشا

**పునర్విమర్శ :** ముహమ్మద్ కరీముల్లాహ్

مراجعة: محمد كريم الله


రబ్వా జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

| వారం | విషయసూచిక | పేజీ |
| --- | --- | --- |
| 1 | హజ్ | 3 |
| 2 | ఎహ్రామ్ | 9 |
| 3 | అల్ హది | 20 |
| 4 | పెండ్లి - నికాహ్ | 25 |
| 5 | ఖులా | 37 |
| 6 | తలాక్ | 41 |
| 7 | విడాకుల రద్దు ఏ సందర్భంలో సంభవమవుతుంది ? | 46 |
| 8 | వ్యాపారము | 50 |

**బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం** **بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ**

**అనంత కరుణామయుడూ, అపారకృపాశీలుడూ అయిన అల్లాహ్ పేరుతో**

## الحج - హజ్

హజ్ యొక్క భాషాపరమైన అర్థం: ప్రయాణము కట్టుట

ధార్మిక తర్క భావము: నిర్ణీత సమయములో నిర్ణీత కార్యమునకు మక్కాకు ప్రయాణము చేయుట.

అల్లాహ్ ఖుర్ఆన్ లో ఈ విధముగా సంబోధించెను.

**فِيهِ آيَاتٌ بَيِّنَاتٌ مَقَامُ إِبْرَاهِيمَ ۖ وَمَنْ دَخَلَهُ كَانَ آمِنًا ۗ وَلِلَّهِ عَلَى النَّاسِ حِجُّ الْبَيْتِ مَنِ اسْتَطَاعَ إِلَيْهِ سَبِيلًا ۚ وَمَنْ كَفَرَ فَإِنَّ اللَّهَ غَنِيٌّ عَنِ الْعَالَمِينَ**

{3-97}

అల్లాహ్  ఈ  ఇంటి యొక్క హజ్ ను  ఇక్కడకు చేరగల స్తోమత గలవారిపై  విధిగావించెను. ఎవరైనా నిరాకరించిన ఎడల అల్లాహ్ దానికంటే మరియు సకలలోకముల కంటే ఉన్నత సౌభాగ్యములు గలవాడు.

<u>హజ్ విధి  మరియు స్థితి</u> . 1) హజ్  చేయుట  ప్రతి మానవునిపై  జీవిత కాలంలోఒకసారి విధి గావించబడినది.

2)  హజ్  ఇస్లాం యొక్క మూల స్థంభము(అర్ కానెఇస్లాంలో) లలో  ఐదవది.

3)  9 వ హిజరీలో హజ్  విధి చేయబడినది.

**హజ్  యొక్క  ప్రాముఖ్యత :**

ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం  ఇలా ఉద్బోధించారు.ఎవరైతే  హజ్ విధిని పాటించారో  ఆ

విధికాలంలో ఏ విధమైన అపరాధానికి పాల్పడని యెడల, అతడు తన పాపములన్నిటి నుండి శుభ్రపరచబడి, తల్లి గర్భము నుండి ప్రసవించబడిన సమయములో పాపముల నుండి శుభ్రంగా ఉన్నట్లుగా వచ్చును.

**<u>హజ్ విధి చేయబడుటకు కారణము</u> :**

1)అల్లాహ్ ఖుర్ఆన్ లో ఈ విధముగా సంబోధించెను

**2)** **لِيَشْهَدُوا مَنَافِعَ لَهُمْ وَيَذْكُرُوا اسْمَ اللَّهِ فِي أَيَّامٍ مَعْلُومَاتٍ عَلَىٰ مَا رَزَقَهُمْ مِنْ بَهِيمَةِ الْأَنْعَامِ ۖ فَكُلُوا مِنْهَا وَأَطْعِمُوا الْبَائِسَ الْفَقِيرَ**

{22-28}

3)తమకు లాభములు చేకూర్చుకొనుట కొరకు మరియు ఆ నిర్ణయించ బడిన రోజులలో అలాహ్ ను స్తుతించుట కొరకు తరలి రండి.

4)ప్రళయదినము మరియు దాని అవగాహనను పెంపొందించుకొనుటకు.

5)పాపముల నుండి తమను తాము దూరము చేయుట, శుభ్రపరచు కొనుటకు.

6)ఇస్లాం లోకంలో స్వచ్ఛమైన ధర్మమని చాటి చెప్పుటకు.

**<u>హజ్ ఎవరిపై విధి.</u>**

1) ముస్లిం అయి ఉండాలి.

2) బుద్ధి మరియు జ్ఞానం కలిగి ఉండాలి

3) యవ్వన వయస్సు కు చేరి ఉండాలి.

4) స్తోమత కలిగి ఉండాలి.

5) స్వతంత్రుడై ఉండాలి.

6) స్త్రీలకు మెహరిమ్ వెంట ఉండాలి.(మెహరిమ్ అంటే ఆమె భర్త లేదా ఎవరితో గనుక ఆమె వివాహము

సమంజసము కాదో వారు. వారు ముస్లిం అయి ఉండాలి, బుద్ధి జ్ఞానం ఉండాలి., యవ్వన వయసుకు చేరి ఉండాలి)

**హజ్ యొక్క మూల స్తంభములు.**

1)ఎహరాంతో పాటు హజ్ యొక్క సంకల్పం కలిగి ఉండాలి.

2) 9వ జిల్ హజ్ న అరఫాత్ లో ఉండుట.

3) హజ్ యొక్క తవాఫు చేయుట( కాబా ప్రదక్షిణములు 7 సార్లు చేయుట.)

4) సఫా మరియు మర్వా కొండల మధ్య 7 సార్లు నడుచుట.

**హజ్ లో  వాజిబ్ లు(విధులు)**

1)ఎహరాం  మీఖాతు  నుండి  ధరించుట.

2)సూర్యు డు  అస్తమించే వరకూ  అర్ ఫాత్ లో ఉండుట.

3)ముజ్ దలిఫాలో  రాత్రి  గడుపుట..

4)మినా లో  రాత్రులు  గడుపుట.

5)జమ్ రాత్ లకు  రాళ్ళుకొట్టుట.

6)క్షవరం  చేయించు కొనుట.

7)వీడ్కోలు  కాబా ప్రదక్షిణములు 7  సార్లు చేయుట.(తవాఫె విదా)

**హజ్  చేయువాని  విధములు.**

1) తమత్తు  హజ్  చేయువారు.  హజ్ మాసములలో  ఈ  వ్యక్తి  ఉమ్రాఎహరాం  కట్టి, ఉమ్రాని  పూర్తి  చేసుకొని,  అదే  సంవత్సరం హజ్  ఎహరాం ధరించును.

2)మీఖాత్ నుంచి ఒక్క హజ్ కొరకే ఎహరాం ధరించు వారు.

3)మీఖాత్ నుండి ఉమ్రా మరియు హజ్ రెండిటి కొరకు ఎహరాం ధరించువారు. లేదా ఉమ్రా కొరకు ఎహరాం ధరించునుకాని తవాఫ్(ప్రదక్షిణము) ప్రారంభించక ముందు హజ్ కొరకు కూడా సంకల్పము చేసుకొను వారు.

## ఎహ్రామ్ - الاحرام

**ఎహరాం నిర్వ చనము:** హజ్ లేదా ఉ మ్రాను పాటించుటకు సంకల్పము చేసుకొనుట.

- గమనిక. చాలా మంది ఎహ్రాం యొక్క నిర్వచనము మామూలు బట్టలు విడిచి తెల్లని రెండు బట్టలు ధరించుట అని భావిస్తారు. గాని

అసలు నిర్వచనము సంకల్పము చేయుట అని గమనించవలెను.

**ఎహరాం స్థితిలో నిషిద్ధములు.**

**పురుషులకు**

1)తలపై కప్పుకోరాదు. కప్పుకుంటే ఫిదియా చెల్లించాలి.

2)కుట్టిన బట్టలు ధరించరాదు. ధరిస్తే పరిహారం చెల్లించాలి.

**స్త్రీలకు :**

1)స్త్రీలు నిఖాబ్ వేయరాదు. నిఖాబ్ ధరిస్తే ఫిద్'యతుల్ అజా పరిహారం చెల్లించాలి.

2)చేతి తొడుగులు తొడగరాదు, తొడిగిన ఎడల ఫిద్'యతుల్ అజా పరిహారం చెల్లించాలి.

## స్త్రీ, పురుషులు ఇరువురికీ నిషిద్ధమైనవి

1)వెంట్రుకలను కత్తిరించకూడదు. కత్తిరిస్తే ఫిద్'యతుల్ అజా పరిహారం చెల్లించాలి.

2)గోళ్ళు కత్తిరించరాదు. కత్తిరిస్తే ఫిద్'యతుల్ అజా పరిహారం చెల్లించాలి.

3)సువాసన పూసుకోరాదు. పూసుకుంటే ఫిద్'యతుల్ అజా పరిహారం చెల్లించాలి.

4) నికాహ్ చేసుకొనుట, చేయుట, లేదా సందేశము పంపుట నిషిద్ధములు.ఇచ్చట ఎటువంటి పరిహారం లేదు.

5)భూమిపై నివసించే జంతువులను వేటాడరాదు.(సముద్రంలో , నీటిలోని జంతువులను వేటాడవచ్చును.) వేటాడుతే ,ఏ జంతువునైతే వేటాడ్యారో అటువంటి

జంతువునే కొని విడిచి పెట్చవలెను పరిహారంగా. (దీనిని ఫిద్'యతుల్ మసల్ అంటారు).

6) భార్యతో కలవరాదు( సంభోగించరాదు) మొదటి హలాల్ కి ముందు కలిస్తే ఒంటెను జుబాహ్ చేయాలి. కాని మొదటి హలాల్ తర్వాత కలిస్తే మేకను ఖుర్బానీ చేయాలి. (దీనిని ఫిద్యతుల్ మూగల్లజా అంటారు)

7)భార్యతో సరసాలాడకూడదు (సరసం సంభోగం లాటిది కాదు కాదు), అలా చేస్తే ఫిద్యతుల్ అజా పరిహారం చెల్లించాలి.

**<u>ఫిద్'యతుల్ అజా</u>**

1)మూడు రోజులు ఉపవాసముండుట.

2)ఆరుగురు బీదవారికి భోజనము పెట్టుట (ఒక బీదవానికి)

3)ఒక మేకను జుబాహ్ చేయుట.

فَمَنْ كَانَ مِنْكُمْ مَرِيضًا أَوْ بِهِ أَذًى مِنْ رَأْسِهِ فَفِدْيَةٌ مِنْ صِيَامٍ أَوْ صَدَقَةٍ أَوْ نُسُكٍ
{2-196}

(ఫమన్ కాన మిన్ కుం మరీజన్ అవ్ బిహీ అజన్ మిర్రాసిహి ఫఫిద్ య తుమ్ మిన్ సియామిన్ అవ్ సదఖతిన్ అవ్ నుసుకిన్.) (2-196)

కాని మీలో ఎవరైన అనారోగ్యులై ఉంటే లేదా తమ తలలో బాధ కలుగుతే (దానికి కారణంగా అతను వెంట్రుకలు కత్తి రించని ఎడల ) దానికి పరిహారంగా ఉపవాసాలు ఉండాలి.,లేదా దానం చేయాలి, లేదా జంతువును జుబాహ్ (ఖుర్బానీ) చేయాలి.

(గమనిక : ఫిదియాలు మూడు రకాలు : 1. ఫిద్యతుల్ మసల్ 2. ఫిద్యతుల్ మూగల్లజా 3. ఫిద్యతుల్ అజా)

**పరిహారం చెల్లించే షరతులు.**

1) కావాలని చేయుట.(మరచి పోయి లేక అర్ధం కాక నిషిద్ధమైన పని చేసిన యెడల పరిహారం చెల్లించవలసి అవసరం లేదు)

2) నిషిద్ధములని తెలిసి యుండుట(అతనికి అవి నిషిద్ధములని తెలియని యెడల మరియు తెలియజేయు వారు కూడా అతని వద్ద లేని యెడల పరిహారం చెల్లించ వలసిన అవసరం లేదు.)

3) అతనికి ఆ నిషిద్ధముల నుండి కాపాడుకునే స్వతంత్రత ఉండాలి.(ఎవరైన అతనిని ఆ నిషిద్ధ పనిని బలవంతంగా చేయిస్తే అతనిపై పరిహారం చెల్లించవలసిన అవసరం లేదు)

**ముఖ్య సూచనలు :**

1)ఎహరాం కట్టిన తర్వాత నుండి 10వ జిల్ హజ్ రోజున జంరతుల్ ఉఖ్బాకు రాళ్ళు కొట్టే వరకూ తల్బియా చదువుతుండవలెను.

2)సున్నతు ప్రకారం 8జిల్ హజ్ రోజున మినా చేరుకో వలెను.ఒకవేళ చేరలేక పోతే 9జిల్ హజ్ రోజున నేరుగా అ ర్ ఫా చేరవలెను.

3)అరఫా చేరిన తర్వాత తాము అరఫా హద్దులలోనే ఉన్న ట్లు ధృవ పరచుకో వలెను. అర్ ఫా హజ్ యొక్క మూల స్థంభము. కాబట్టి జాగ్రత్త పడవలెను.

4)అర్ ఫా మైదానములో జబల్ రహమత్ వద్ద కే వెళ్ళవలసిన అవసరం లేదు.అల్లాకు బాగా దుఆ చేయడానికి అనుకూలమైన ప్రదేశములో ఉండి బాగా వినయంతో దుఆ చేయవలెను.

5)హాజీ అర్ ఫా నుండి ముజ్దలిఫాకు బయలు దేరునపుడు బాగా వినయంతో దుఆ చేస్తూ బయలు దేరవలెను.

ثُمَّ أَفِيضُوا مِنْ حَيْثُ أَفَاضَ النَّاسُ وَاسْتَغْفِرُوا اللَّهَ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ رَحِيمٌ
{2-199}

సుమ్మ అఫీజూ మిన్ హయ్ తు అఫాజన్నాసు వస్ తగ్ ఫిరూల్లాహ ఇన్నల్లాహ గఫూరుర్ రహీం.(2-199)
మరి మీరు అందరూ బయలుదేరు ప్రదేశము నుండి బయలు దేరునపుడు అల్లాహ్ తో వినయంగా క్షమాభిక్ష వేడుకోండి.నిశ్చయముగా అల్లాహ్ క్షమించువాడు, కరుణించువాడూను.

6)మరి ముజ్దలిఫా చేరిన తరువాత మగరిబ్ మరియు ఇషా కలిపి కసర్ తో పాటు చదువ వలెను. ఆ తర్వాత ఆ రాత్రి విశ్రాంతి తీస్కో వలెను. మరుసటి రోజు 10 జిల్ హజ్

కు ఆచరించవలసిన విధులను సులభంగా ఆచరించగలగడానికి.

7)బలహీనులు ,స్త్రీలు, అనారోగ్యులు, వృద్ధులు మరియు వారితో ఉన్నవారు ఆ రాత్రి చంద్రుడు అస్తమించిన తర్వాత ముజ్దలిఫా నుండి మినాకు ప్రయాణించ వచ్చును.

8)ఫజర్ సలాహ్ దాని ప్రారంభ సమయములో ఆచరించి ,సూర్యుడు ఉదయించుచున్న సమయము వరకూ దుఆ చేస్తుండవలెను.

9)జమరాత్ పై విసరడానికి కావలసిన 7 గులక రాళ్ళు ఎక్కడ నుంచైనా తీస్కోవచ్చును.

10) రమి చేయునపుడు విసిరిన 7 గులకరాళ్ళూఆ హౌజ్ లో తప్పక పడవలెను.మధ్య స్థంభానికి తగల వలసిన

అవసరం లేదు.హౌజ్ లో పడిన గులకరాళ్ళు మాత్రమే లెక్కించవలెను.బయటపడితే వేరొకడి విసిరి లెక్క పూర్తి చేయవలెను.

11) 10వ జిల్ హజ్ కు ఈ క్రమంగా అమలు చేయుట సున్నతు.

అ )జంరాహ్ ఉఖ్బాకు రాళ్ళు విసురుట.బ) జుబహ్ చేయుట.(ఖుర్బానీ చేయుట)

స) క్షవరం చేయిం చుట.డ) తవాఫ్ మరియు సయీ చేయుట.వీటిలో కొన్నిటిని ముందు వెనుక ఆచరించిన యెడల ఏమీరాదు.

12) అయ్యామె తషరీఖ్ 10 వ రాత్రి , 11రాత్రి, 12 రాత్రి మి నాలో గడుపుట హజ్ యొక్క విధి.

13) అయ్యామె తషరీఖ్ లో రమీ జమరాత్ ఈ క్రింది విధముగా నిర్వర్తించవలెను.

అ) జవాల్ ( జుహర్ అజాన్ ) తర్వాత రమీ జమరాత్ సమయము ప్రారంభమగును.

బ) ముందు జంరహ్ సుగరాపై రమీ చేసిన తర్వాత కాస్త ముందుకు వెళ్ళి కాస్త కుడివైపుకు వెళ్ళి ఆగి దుఆ చేయుట సున్నతు. జంరహ్ వుస్తాపై రమీ చేసిన తర్వాత కాస్త ముందుకు వెళ్ళి కాస్త ఎడమవైపుకు వెళ్లి ఆగి దుఆ చేయుట సున్నతు.ఆ తర్వాత జంరహ్ ఉఖ్బా పై రమీ చేసి న తర్వాత ఇక ఆగ కుండా వెళ్లవలెను.

14) హజ్ విధులలో అన్నిటికంటే చివరగా తవాఫె విదా చేయవలెను.

15) తవాఫె విదా నియ్యత్ చేసి తవాఫె ఇఫాజాను చివరలో చేసిన యెడల అది తవాఫె విదా గా సరిపోవును.

16) తవాఫె ఇఫాజా తర్వాత స్త్రీలకు నెలవారి బహిష్టు వచ్చిన యెడల ఆమెకు తవాఫె విదా చేయనవసరం లేదు.

## **అల్ హదీ - الهدي**

హదీ యొక్క ప్రతి జంతువు జుబహ్ కోసం హరంలో పంపబడినది. హదీ యొక్క జంతువు 3 కారణములుగా హరంలో పంపబడును.

1) హజ్ యొక్క హదీ ముతమత్త లేక ఖారీన్ హాజీ తరుఫున.

2)హజ్ విధులలో ఏదైన విధి హాజీ విడిచిన యెడల దాని పరిహారంగా.

3) ఎహారాం స్థితిలో నిషిద్ధించబడినది చేసిన యె డల దాని పరిహారంగా (ఇచ్చట వారు

బీదలకు దానం చేయ వచ్చు లేదా ఉపవాసములు కూడా ఉండవచ్చు)

అల్లాహ్ యొక్క స్వీకరణ కొరకు అయ్యామె నహర్ (జిల్ హజ్ 10, 11, 12, 13 ) లో జుబహ్ చేయబడిన దానిని(అజ్ హియహ్) అంటారు.

జన్మించిన (మగ లేక ఆడ) బిడ్డ తరఫున చేయబడిన జుబహ్ ను అఖీఖహ్ అంటారు.

సూచన 1) పరి హా రంగా చేసిన హదీ గాక మిగిలిన హదీ తినుట సున్నతు, అఖీఖహ్ మరియు అజహీయహ్ యొక్క మాంసము తినుట కూడా సున్నతు.

2)హజ్ యొక్క హదీ లేక అజ్ హీ యహ్ యొక్క జంతువు, ఒంటె లేక ఆవు ఉన్న యెడల ఆ జంతువులో 7 మంది కలవవచ్చును.

**<u>అల్లాహ్ ప్రసన్నత కొరకు జుబహ్ చేయబడే</u>**

**<u>జంతువులు</u>.**

1)<u>ఒంటె (మగ లేక ఆడ)</u> ఇది అన్నింటి కంటే ఉత్తమమైనది. దాని వయస్సు 5 సంవత్సరములు ఉండాలి .

2)<u>ఆవు</u> దాని వయస్సు - 2 సం కంటే తక్కువ ఉండరాదు.

3)<u>గనం (గొర్రె , మేకపోతు</u> ) - గొ ర్రె వయసు 6 నెలలకు తక్కువ ఉండరాదు.

మేక పోతు వయసు 1సం కంటె తక్కువ ఉండరాదు.

## ఖుర్ బాని జంతువుల షరతులు.

1)ఈ జంతువులు తగిన వయస్సు కలిగి ఉండవలెను.

2)ఆ జంతువు కొ రతలు లేకుం డా ఉండవలెను.(కళ్ళు సరిగా ఉండాలి, కాళ్ళు సరిగా ఉండాలి,, అనారో గ్యంగా ఉండరాదు, చాలా బలహీనంగా ఉండరాదు.)

## అఖీఖహ్ గురించి కొన్ని సూచనలు

1) అఖీఖహ్ జంతువు యొక్క మూల్యమును దానము చేయుటకు బదులుగా దానిని జుబహ్ చేయుట ఉత్తమము.

2) బాలుడైతే రెండు గొర్రెలు జుబహ్ చేయుట ఉత్తమము. బాలికైతే ఒక గొర్రె.

3) సున్నతు ప్రకారం 7 వ రోజున అఖీఖహ్ చేయవలెను. అదేరోజు పేరు పెట్టవలెను.

4)ఒక వేళ ఒంటెను అఖీఖహ్ కొరకు జుబహ్ చేసిన యెడల దానిలో ఖుర్బానీ లాగ 7 మంది కలవలేరు(7 గురు తరఫున చేయజాలరు).

## పెండ్లి - نكاح

అల్లాహ్ ఈ విధముగా సంబోధించెను

وَمِنْ آيَاتِهِ أَنْ خَلَقَ لَكُمْ مِنْ أَنْفُسِكُمْ أَزْوَاجًا لِتَسْكُنُوا إِلَيْهَا وَجَعَلَ بَيْنَكُمْ مَوَدَّةً وَرَحْمَةً ۚ إِنَّ فِي ذَٰلِكَ لَآيَاتٍ لِقَوْمٍ يَتَفَكَّرُونَ {30-21}

వమిన్ ఆయాతిహి అన్ ఖలఖ లకుం మిన్అన్ ఫుసికుం అజ్ వాజల్లితస్ కునూఇలైహా వజఅల బయ్ నకుం మవద్దతన్ వరహ్మతన్ ఇన్న ఫీజాలిక లఆయాతిల్ల ఖవ్ మిన్ య్యతఫక్కరూన్.

తాత్పర్యం మరియు ఆయన సూచనలలో మీ (మానవ) జాతి నుండే మీ భార్యలను సృష్టించాడు. మీరు ప్రశాంతత పొందాలని (హాయిగా ఉండాలని ) ఆయన మీ మధ్య

ప్రేమాను రాగాలను  కల్పించాడు.వాస్తవానికి ఆలోచనా  శక్తి గలవారికి   దీనిలో ఎన్నో సూచనలు  గలవు.

**<u>ప్రవక్త  మొహమ్మద్ సల్లల్లాహు  అలైహి వసల్లం ఇలా  ఉద్బోధించారు.</u>**

యా మఅషరష్షబాబి  మనిస్తతాఅ మిన్ కుముల్ బాఅత ఫల్ యత జవ్వజ్ వమల్లం యస్ తతీ ఫఅలైహి బిస్సౌమి ఫఇన్నహు లహు విజౌ (ముత్తఫిఖ్ అలై)

<u>భావం</u>  ఓ యువకులారా ఎవరైతే     వివాహము చేసుకునే  స్థోమత  కలిగి  ఉన్నారో   వారు వివాహము  చేసుకోవలెను. వివాహము  మీ చూపులను  క్రింద పరచును. మరియు  అశ్లీల పనుల  నుండి  కాపాడును. మరియు  ఎవరైతే

వివాహమాడే స్థోమత కలిగి లేరో వారు ఉపవాసములు ఉంచవలెను.ఈ ఉపవాసములు అతనిని అశ్లీల పనుల నుండి కాపాడును. మరియు చెడుకు దూరముగా , డాలు లాగ పనిచేయును.

## వివాహము యొక్క లాభములు

1)మానవ జాతి అంత మవ్వ కుండా ఉండును. ముస్లిం ల జనాభా పెరుగును.

2)వ్యభిచారం మరియు అశ్లీ ల పనుల నుండి కాపాడు కొనుట.

3) స్త్రీలకు సౌభగ్యము కల్పించుట మరియు వారి పోషణా, ఉపాధి సమకూర్చబడును.

4) కుటుంబం భద్ర పరచబడును, చుట్టరికాలు ఏర్పడును, ప్రేమాను రాగాలు పెంపొందును.

5) తమ కోరికలను అల్లాహ్ యొక్క ఆజ్ఞల మేరకు పూర్తి చేసుకోవచ్చును.

**<u>వివాహము (నికాహ్ ఖుత్బా)</u>**

ఇన్న ల్ హందలిల్లా హి నహ్ మదుహు వనస్తయీనుహు వనస్త గ్ ఫిరుహు వనతూబు ఇలైహి వనఊజుబిహి మిన్ షురూరి అన్ ఫుసినా వమిన్ సయ్యిఆతి ఆమాలినా మయ్యహ్ దిల్లాహు ఫలా ముజిల్ల లహూ వమయ్యుజ్ లిల్ ఫలాహాది యలహు వఅష్ హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహదహూ లాషరీకలహు వఅష్ హదు అన్న ముహమ్మ దన్ అబ్దుహూ వరసూలుహు.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ حَقَّ تُقَاتِهِ وَلَا تَمُوتُنَّ إِلَّا وَأَنْتُمْ مُسْلِمُونَ.
{3-102}

( యా అయ్యుహల్లజీన  ఆమనత్తఖుల్లాహ హఖ్ఖ

తుఖాతిహి వలాతమూతున్న  ఇల్లా వఅంతుం

ముస్లిమూన్)

يَا أَيُّهَا النَّاسُ اتَّقُوا رَبَّكُمُ الَّذِي خَلَقَكُمْ مِنْ نَفْسٍ وَاحِدَةٍ وَخَلَقَ مِنْهَا زَوْجَهَا وَبَثَّ مِنْهُمَا رِجَالًا كَثِيرًا وَنِسَاءً ۚ وَاتَّقُوا اللَّهَ الَّذِي تَسَاءَلُونَ بِهِ وَالْأَرْحَامَ ۚ إِنَّ اللَّهَ كَانَ عَلَيْكُمْ رَقِيبًا. {4-1}

(యాఅయ్యుహన్నాసుత్తఖూ  రబ్బకుముల్లజీ

ఖలఖకుం  మిన్ నఫ్ సివ్  వాహిదతివ్

వఖలఖమిన్  హ  వజవ్ జహా  వబస్త  మిన్

హుమా  రిజాలన్  కసీరవ్ వనిసాఅ  వత్తఖుల్లాహ

ల్లజీ  తసాఅలూన  బిహి  వల్ అర్ హామ  ఇన్న

ల్లాహ కాన  అలైకుం రఖీబా)

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اتَّقُوا اللَّهَ وَقُولُوا قَوْلًا سَدِيدًا {70}يُصْلِحْ لَكُمْ أَعْمَالَكُمْ وَيَغْفِرْ لَكُمْ ذُنُوبَكُمْ ۗ وَمَنْ يُطِعِ اللَّهَ وَرَسُولَهُ فَقَدْ فَازَ فَوْزًا عَظِيمًا {71}

( యా  అయ్యుహల్లజీన ఆమనత్తఖుల్లాహ

వఖూలూ  ఖవ్ లన్  సదీదా.

(70) యు స్ లిహ్ లకుం ఆమాలకుం వయగ్ ఫి ర్ లకుం జునూబకుం వమయ్ యుతీయిల్లాహ్ వరసూలహు ఫఖద్ ఫాజ ఫౌజన్ అజీమా (71).

**తాత్పర్యము:**

నిశ్చయముగా సకల స్తోత్రములకు అర్హుడు అల్లాహ్ ఒక్కడే. మేమందరమూ ఆయన్నే స్తోత్రిస్తున్నాము. మరియు ఆయననే పొగడుతున్నాము. ఆయన తోనే సహాయము కొరకు అర్థిస్తున్నాము. ఆయన తోనే క్షమాభిక్ష వేడుకొంటున్నాము. ఆయన తోనే క్షమాపణ కోరుతున్నాము. మా కోరికల చె డునుండి మరియు మా పాపకార్యముల నుండి ఆయన శరణు వేడుకుంటున్నాము..ఎవరికైతే అల్లాహ్

సన్మార్గ ము ప్రసాదిస్తాడో అతనిని ఎవరూ మార్గభ్రష్టు లు

చేయలేరు.. ఎవరినైతే అల్లాహ్ సన్మార్గము ప్రసాదించడో మారిని ఎవరూ సన్మార్గము వైపుకు నడపలేరు. ఒక్క అల్లా తప్ప ఎవ్వరూ ఆరాధ్య దై వం లేరని నేను సాక్షమిచ్చు చున్నాను. ఆయన ఏకైకుడు, ఆయనకు భాగస్వాములెవ్వరూ లేరు మరియు మొహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం అల్లాహ్ యొక్క(బంద) దాసుడు మరియు ఆయన ప్రవక్త ఎని నేను సాక్షమిచ్చు చున్నాను.

(2-102)ఓ విశ్వసించిన ప్రజలారా అల్లాహ్ కు సంపూర్తిగా భయపడండి మరియు మరణించేవరకూ విశ్వాసానికి కట్టుబడి ఉండండి.

(4-1)ఓ మానవులారా మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి సృష్టించిన మీ ప్రభువుకు భయపడండి. అతని నుండే అతని భార్యను సృష్టించి ,వారిద్దరి నుండి అనేక మందిని వ్యాపింపజేశాడు.ఆ అల్లాహ్ కు భయపడండి. ఎవరి నామముతో అయితే ఒకరి నొకరు ప్రశ్నించుకుంటారో మరియు బంధుత్వాలను తెంచుకోకండి. నిశ్చయముగా అల్లాహ్ మిమ్మల్ని కనిపెట్టి ఉన్నాడు.

(33-70,71) ఓ విశ్వసించిన ప్రజలారా అల్లాహ్ కు భయపడండి మరియు సత్యమైన ,సరియైన పలుకులు పలకండి. అల్లాహ్ మీ కార్యములు సరిచేయును. మరియు మీ పాపములను క్షమించును. మరియు ఎవరైతే అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తను సిరసావహించారో వారే ఉత్తీర్ణులయ్యారు.

## **నికాహ్ సంపూర్తికి షరతులు**

1)భార్యా భర్తలను నిర్ధారించవలెను ( పేరు ద్వారా లేక హాజరు పరచి చూపి)

2)భార్యా భర్తలిద్దరూ అంగీకరించవలెను.

3)స్త్రీ యొక్క బాధ్యుడు హాజరు ఉండాలి, వలీ లేనిదే నికాహ్ కాదు.

4)నికాహ్ కి సాక్షులు ఉండాలి.(కనీసం ఇద్దరు) జాబిర్ రజి అల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు, వలీ మరియు సాక్షులు లేకుండా నికాహ్ కాదు.

## **నికాహ్ కొరకు నిషిద్ధించబడిన స్త్రీలు**

రెండు విధాల మెహర్రమాత్

1)ఎప్పటికీ నిషిద్ధించబడిన వారు(మొదటి రకం)

1)తల్లి, నానమ్మ,అమ్మమ్మ.

2)కూతురు మరియు ఆమె పిల్ల లు.

3)తోబుట్టువు.

4)తోబుట్టువు  కూతుళ్ళు వాళ్ళ కూతుళ్ళు.

5)మేనత్త,పిన్ని.

<u>కారణం  ప్రాతిపదికపై నిషేదించబడినవారు</u>

1) లాన్  కారణముగా  నిషిద్ధము  అంటే ప్రమాణము చేసి శపించడం.(ఎవరైన తన  భార్య  వేరే వారితో అశ్లీల పని చేస్తున్నప్పుడు  చూసిన  యెడల అతడు స్వయంగా దానికి సాక్షి అగును. కాని  అతను ఆమెకు  శిక్ష  విధించబడుటకు  నలుగురు  సాక్షులు పొందలేని  పక్షంలో  అతను  అల్లాహ్  ప్రమాణము చేసి  నాలుగుసార్లు    నేను  నిజము  చెప్తున్నట్లు సాక్షమివ్వవలెను. మరియు ఐదవసారి   అతను అబద్ధము చెప్పిన  యెడల  అతనిపై శాపం కలుగును అని పలకాలి.

దానికి జవాబుగా అతని భార్య అల్లాహ్ యొక్క ప్రమాణము చేసి నా భర్త అబద్ధము చెప్తున్నాడని సాక్షమివ్వాలి. మరియు ఐదవసారి ఒకవేళ నాభర్త నిజం చెప్పిన యెడల నాపై అల్లాహ్ శాపం కలుగును. అని పలకాలి. అట్టి పరిస్థితిలో ఆమె శిక్ష నుండి తప్పించుకోగలదు గాని వారి మధ్య విడాకులగును. వారు ఎప్పటికీ మళ్ళీ వివాహమాడరాదు. దీనిలో ఇద్దరూ తమపై లాన్ చేసుకున్నారు. అందుచే దీనిని లాన్ అంటారు.)

2) పాల సంబంధం ఉన్న స్త్రీలందరూ (కన్న సంబంధం ఉన్న నిషిద్ధ స్త్రీల విధంగా) నిషిద్ధము.

3) తండ్రి భార్య, తాత భార్య.

4) భార్య తల్లి, ఆమె తల్లి.

5)కొడుకు భార్య.

**<u>గమనిక :</u>** పైన తెలుపబడిన (3)(4)(5) క్రమంలో తెలుపబడిన వారు నికాహ్ అయితే చాలు నిషిద్ధించబడ్డారు.

6)భార్య కూతురు ( మునుపటి భర్తతో కలిగిన కూతురు) ఒక వేళ అతను భార్యతో కలిసిన యెడల ఆమె కూతురు నిషిద్ధము . కాని ఆమెతో కలియని యెడల ఆమె కూతురు నిషిద్ధము కాదు.

## (2) రెండవ రకం నిషిద్ధించబడిన స్త్రీలు

1)ఒకే సమయంలో అక్కా చెల్లె ళ్ళను తన నికాహ్ లో ఉంచుట.

2) నలుగురు కంటే ఎక్కువ భార్యలను ఒకే సమయంలో నికాహ్ లో ఉంచుట.

3)ఇద్దత్ కాలంలో ఉన్న స్త్రీ .

4)వ్యభిచారిణి స్త్రీ.

5) తన భార్యకు మూడు తలాకులు ఇచ్చిన తర్వాత.

6)ఎహ్ రాం స్థితిలో ఉన్న స్త్రీ .

7)అవిశ్వాస స్త్రీ.

8)తన సొంత బానిసరాలు.

## ఖులా - خلع

**భాషాపర అర్ధము :** తప్పించుట, విముక్తి చేయుట.

ఖులహ్ అంరాతహ్ ధనానికి బదులుగా తలాఖ్ ఇవ్వుట.

ధార్మిక (తర్కపరమైన) అర్ధం ఏదైన కారణము వలన నిర్ణీతపలుకుల ద్వారా భర్త తన భార్య నుండి విడిపోవుట( భార్యా భర్తలు ధనమును చెల్లించి నిర్ణీత పలుకుల ద్వారా విడిపోవుట).

## అల్లాహ్  ఈ విధముగా సంబోధించెను

فَإِنْ خِفْتُمْ أَلَّا يُقِيمَا حُدُودَ اللَّهِ فَلَا جُنَاحَ عَلَيْهِمَا فِيمَا افْتَدَتْ بِهِ {**2-229**}

ఫ ఇన్ ఖిఫ్ తుం అల్లా యుఖీమా  హుదూదల్లాహి వలా  జునాహ  అలైహిమా ఫీ  మఫ్ తద త్  బి హీ.

తాత్పర్యము వారిద్దరూ  అల్లాహ్  యొక్క  హద్దులకు కట్టుబడి  ఉండలేరని  భయపడితే,  స్త్రీ  విముక్తి కొరకు  ఏమైనా ఇచ్చివేసిన  యెడల,  ఇద్దరిపై ఏపాపమూ లేదు.

## హదీస్  లో ఖులహ్ గురించి ఈ విధముగా విశదీకరించబడినది

అబ్దు ల్లాహ్ బిన్ అబ్బాస్  రజిఅల్లాహు అన్హు మాఇలా ఉల్లేఖించారు(బుఖారీ  రివాయత్ చేశారు) సాబిత్ బిన్ ఖైస్ రజిఅల్లాహు అన్హు యొక్క భార్య ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం  దగ్గరకు  వచ్చి

యా రసూలల్లా .నేను సాబిత్ బిన్ ఖైస్ యొక్క ధర్మం గాని ,ఆయన నడవడిక గురించి గానీ ఏ విధమైన తప్పును చూపుట లేదు. కాని నేను ఇస్లాంలో భర్త యొక్క హక్కును పూర్తి చేయలేని దానిని నేను ఇష్ట పడుట లేదు. ఇది విని ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం , మరి మహర్ లో అతని వద్ద నుండి తీసుకున్న తోటను అతనికి వాపసు చేస్తావా అని ప్రశ్నించారు. దానికి ఆమె సరే అన్నది. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సాబిత్ బిన్ ఖైస్ తో తోట తీసుకొని ఆమెకు తలాఖ్ ఇచ్చి వేయమని అన్నారు.

ఇది అందరికీ తెలిసిన విషయమే పెండ్లి (నికాహ్ )భార్యా భర్తలను కలిపే ఒక బంధము . అల్లాహ్ దీనిని వారిద్దరి మధ్య ప్రేమానురాగాలు కల్పిస్తుంది అనెను.కాని భార్య తన భర్తను ఇష్ట పడని యెడల

ఆ భర్తతో ఆమెకు జీవితం గడుపుట దుర్భరమైన యెడల , భర్తలో ధర్మం లేని యెడల ,భార్య భర్త యొక్క హక్కులను పూర్తి చేయలేని యెడల , ఇటువంటి సమయములలో ఆ స్త్రీ ధనం చెల్లించి తన భర్త నుం డి విముక్తి పొందవచ్చును. తలాఖ్ తీస్కోవచ్చును. కాని ఇటువంటి ఏ విధమైన కష్టము లేకుండానే తన భర్త నుండి తలాఖ్ తీసుకొనుట అయిష్టమైన పని. కొంత మంది ధర్మ వేత్తల వద్ద ఇది నిషిద్ధము.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉపదేశించారు. ఏ స్త్రీ అయినా కారణమేమి లేకుండా ,ఏ కష్టము లేకుండా తన భర్తతో విడాకులు కోరిన యెడల ఆ స్త్రీ పై స్వర్గము యొక్క సువాసన నిషిద్ధించబడినది(ఇమాం నసాయీ మరియు 5 గురు హదీసు వేత్తలు దీనిని పొందుపరిచారు)

## తలాఖ్ - الطلاق

భాషా పరమైన అర్థము విడిపోవుట, విడిచి పెట్టుట.

ధార్మిక (తర్క)అర్థము పెండ్లి (నికాహ్)యొక్క ముడిని విప్పి వేయుట.

**తలాఖ్ యొక్క ఆజ్ఞ**

చట్టం యొక్క 5 సి ద్ధాంతాలు కూడా అతనిపై విధి అగును.(హరాం ,విధి ,అయిష్టమైన, ముబాహ్ అనుమతించబడిన,ధర్మసమ్మతమైన గాని తలాఖ్ అసలు అయిష్టమైన పని.

తలాఖ్ చట్టపరమైన దనుటకు ఆధారము. అల్లాహ్ ఖు ర్ఆన్ లో ఈ విధముగా ఉపదేశించెను.

الطَّلَاقُ مَرَّتَانِ ۖ فَإِمْسَاكٌ بِمَعْرُوفٍ أَوْ تَسْرِيحٌ بِإِحْسَانٍ ۗ وَلَا يَحِلُّ لَكُمْ أَنْ تَأْخُذُوا مِمَّا آتَيْتُمُوهُنَّ شَيْئًا إِلَّا أَنْ يَخَافَا أَلَّا يُقِيمَا

حُدُودَ اللَّهِ ۚ فَإِنْ خِفْتُمْ أَلَّا يُقِيمَا حُدُودَ اللَّهِ فَلَا جُنَاحَ عَلَيْهِمَا فِيمَا افْتَدَتْ بِهِ ۗ تِلْكَ حُدُودُ اللَّهِ فَلَا تَعْتَدُوهَا ۚ وَمَنْ يَتَعَدَّ حُدُودَ اللَّهِ فَأُولَٰئِكَ هُمُ الظَّالِمُونَ

{2-229}

అత్తలాఖు మర్రతాని ఫఇమ్ సాకుం బిమారూఫిన్

అవ్ తస్ రీహుం బిఇహ్సానిన్ ( ఈ తలాఖ్ రెండు

సార్లు,ఆ తరువాత మంచితనంతో ఆపు కోవాలి లేక

మంచి తనంతో వదలి వేయవలెను.)

అల్లాహ్ ఈ విధముగా సంభోధించెను.

يَا أَيُّهَا النَّبِيُّ إِذَا طَلَّقْتُمُ النِّسَاءَ فَطَلِّقُوهُنَّ لِعِدَّتِهِنَّ وَأَحْصُوا الْعِدَّةَ ۖ وَاتَّقُوا اللَّهَ رَبَّكُمْ ۖ لَا تُخْرِجُوهُنَّ مِنْ بُيُوتِهِنَّ وَلَا يَخْرُجْنَ إِلَّا أَنْ يَأْتِينَ بِفَاحِشَةٍ مُبَيِّنَةٍ ۚ وَتِلْكَ حُدُودُ اللَّهِ ۚ وَمَنْ يَتَعَدَّ حُدُودَ اللَّهِ فَقَدْ ظَلَمَ نَفْسَهُ ۚ لَا تَدْرِي لَعَلَّ اللَّهَ يُحْدِثُ بَعْدَ ذَٰلِكَ أَمْرًا

65-1

యా అయ్యుహన్నబియ్యు ఇజా తల్లఖ్

తుమున్నిసా అఫతల్లిఖూ హున్న లిఇద్దతి హిన్న .

ఓ ప్రవక్తా (తెలుపండి) మీరు మీ భార్యలకు విడాకులు ఇవ్వ దలచుకుంటే వారి యొక్క బహిష్టు పూర్తి అయిన వెంటనే (వారితో కలవకుండా) వారికి విడాకు లివ్వండి.

తలాఖ్ ఎవరు ఇవ్వ వచ్చును భర్త భార్యకు విడాకు లివ్వ వచ్చును. అతను తలాఖ్ గురించి పూర్తిగా తెలుసు కొని ఉండవలెను. భర్త ఎవరినైనా మధ్యవర్తిని పంపించి తలాఖ్ ఇవ్వ వచ్చును.

ఇబ్నె మాజా హదీసులో ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్భోదించారు మహర్ చెల్లించిన తనికి విడాకులు ఇచ్చే హక్కు గలదు.

## చట్టపరమైన తలాఖ్

1) సమయము మరియు కాలము ప్రాతిపదికపై భర్త తన భార్యకు ఆమెతో కలవని మాసములో తలాఖ్ ఇవ్వ వ లెను.

2) ఇద్దత్ ఋతు కాలము ప్రాతిపదికపై భర్త తన భార్యకు ఋతు కాలము పూర్తి అయిన తర్వాత ఆమెతో కలవకుండానే తలాఖ్ ఇవ్వవలెను. ఇద్దత్ పూర్తి చేయవలెను.

## చట్ట పరము కాని తలాఖ్

## సమయము మరియు కాలము ప్రాతిపదికపై

1)భర్త భార్యకు ఋతుకాలంలో తలాఖ్ ఇచ్చుట, భార్యతో కలిసిన మాసములో

తలాఖ్ ఇవ్వడం.,ఈ తలాఖ్ చెల్లదు. భర్త తన భార్యను వాపసు తీసుకో వలెను.

2)ఒకే సారి మూడు తలాఖులు ఇవ్వరాదు. మూడు ఇద్దత్ (మాసము)లలో మూడు తలాఖులు ఇవ్వ వలెను.

గమనిక మూడు సార్లు మూడు మాసములలో భార్యతో కలవకుండా మూడు తలాఖులు ఇచ్చిన యెడల ఆ తలాఖ్ పూర్తి అగును. ఆ తర్వాత ఆ భర్త ఆమెను మళ్ళీ వివాహము ఆడరాదు. ఒకవేళ ఆమెకు వేరె పెళ్ళి జరిగి మళ్ళీ విడాకులు పొంది ఇద్దత్ (మూడు మాసముల ఇద్దత్) పూర్తి అయితేనే తప్ప.

## వాపసు తీసుకొనుట الرجعة

విడాకులిచ్చిన భార్యను ఇద్దత్ కాలంలో విడాకులను రద్దు చేసి భార్యను వాపసు తీసుకొనుట.

అల్లాహ్ ఈ విధముగా సంబోధించెము.

**وَالْمُطَلَّقَاتُ يَتَرَبَّصْنَ بِأَنْفُسِهِنَّ ثَلَاثَةَ قُرُوءٍ ۚ وَلَا يَحِلُّ لَهُنَّ أَنْ يَكْتُمْنَ مَا خَلَقَ اللَّهُ فِي أَرْحَامِهِنَّ إِنْ كُنَّ يُؤْمِنَّ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ ۚ وَبُعُولَتُهُنَّ أَحَقُّ بِرَدِّهِنَّ فِي ذَٰلِكَ إِنْ أَرَادُوا إِصْلَاحًا ۚ وَلَهُنَّ مِثْلُ الَّذِي عَلَيْهِنَّ بِالْمَعْرُوفِ ۚ وَلِلرِّجَالِ عَلَيْهِنَّ دَرَجَةٌ ۗ وَاللَّهُ عَزِيزٌ حَكِيمٌ** {2-228}

మరియు విడాకులివ్వబడిన స్త్రీలు మూడు ఋతువుల వరకు (మరొకనితో పెళ్లి చేసుకోకుండా) వేచి ఉండాలి. మరియు వారు అల్లా యందు మరియు అంతిమ దినము నందు విశ్వాసమున్నవారే అయితే, అల్లా వారి గర్భాలలో సృష్టించిన దానిని దాచడం వారికి ధర్మ సమ్మతం

కాదు. మరియు వారి భర్తలు దాంపత్య సంబంధాలను సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉంటే ! ఈ నిరీక్షణా కాలంలో వారిని తమ భార్యలుగా తిరిగి స్వీకరించే హక్కు వారికి ఉంది. మరియు వారికి (స్త్రీలకు) వారి (భర్తల) పై  ధర్మసమ్మతమైన హక్కులున్నాయి, ఏ విధంగానైతే వారి (భర్తలకు) వారిపై ఉన్నాయో. కానీ పురుషులకు స్త్రీలపై (కర్తవ్య) ఆధిక్యత ఉంది. మరియు అల్లా సర్వ శక్తిమంతుడు, మహా వివేకమంతుడు.

(వబువూలతు హున్న అహఖ్ఖుబిరద్దిహిన్న  ఫీ జౌలిక ఇన్ అరాదు ఇస్ లాహ-)

ఆ  ఇద్దత్ కాలం  వారి  భర్తలు  వారిని  వాపసు తీసుకునే  పూర్తి  అధికారము  కలిగి  ఉన్నారు. వారు  రాజీ  పడదలచుకుంటే.

అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి అల్లాహు అన్హు యొక్క తలాఖ్ విషయములో ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధించారు.

ఓ ఉమర్ మీ కుమారుడు అబ్దుల్లాహ్ కు తెలుపుము. తన భార్యను వాపసు తీసుకోమని (ఆయన ఋతుకాలంలో తలాఖ్ ఇచ్చిన కారణంగా)

## వాపసు తీసుకొనుట చట్టపరము చేయుటకు కారణములు

అతనికి మ,ళ్ళీ బాగా ఆలోచించడానికి, తలాఖ్ కారణంగా ఉత్పన్నమయ్యే సమస్యలను గ్రహించుటకు మరియు తొందరబాటుకు దూరంగా ఉండడానికి అవకాశం కల్పించబడినది.

## తలాఖ్ షరతులు

1)తలాఖ్ వాపసు తీసుకొనుట 3కంటే తక్కువ తలాఖులు ఇచ్చి ఉంటేనే సంభవము.

2)భార్యతో భర్త కలవవలెను.

3) వాపసు తీసుకొనుట ఇద్దత్ కాలంలోనే పరిమితం.

4) వాస్తవమైన పెండ్లి జరిగి ఉండవలెను.

5) తలాఖ్ దేనికీ బదులుగా ఉండరాదు..(ఖులా కూడా ఉండరాదు)

6)వాస్తవమైన నిజముగా వాపసు తీసుకో వలెను. కష్టపెట్టుటకు తలాఖ్ వాపసు తీసుకోరాదు.

## సూచనలు:

1) తలాఖ్ పరిహాసం తో ఇచ్చిన యెడల కూడా సంభవమగును.

2) తలాఖ్ వ్రాత పూర్వకంగా లేక పలుకుల ద్వారా ఇవ్వ వలెను.

3) ఇద్దత్ కాలంలో ఆమె అతని భార్యగానే ఉండును.

4) అద్దత్ కాలంలో భార్యను తలాఖ్ రద్దు చేసి వాపసు తీసుకొనిన యెడల సాక్షులు ఉంచుకొనుట మంచిది.

5) తలాఖ్ పెద్దలు నిర్ణయించవచ్చును.

## అమ్మకాలు (వ్యాపారము) - البيع

وَأَحَلَّ اللَّهُ الْبَيْعَ وَحَرَّمَ الرِّبَا

{2-275}

వఅహల్లల్లాహుల్ బయ్అ వహర్రమర్రిబా

వాస్తవానికి అల్లాహ్ వ్యాపారాన్ని ధర్మ పరము గావించెను. మరియు వడ్డీని ని షేధించెను.

రఫాబిన్ రాఫఅ రజి అల్లాహు అన్హు ఇలా ఉల్లే ఖించారు. ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంని ఎటువంటి రాబడి ఉత్తమమైనది, శుభ్ర మైనది అని ప్రశించగా ఆయన ఇలా తెలిపారు . మానవుడు తన చేతులతో కష్టపడి సంపాదించినది మరియు అబద్ధము లేని మరియు మోసము లేని వ్యాపారము (అల్ హాకిం).

**వ్యాపారము యొక్క నిర్వచనము:**

1 ) ఒక వస్తువు ఇచ్చి దానికి బదులుగా వేరే వస్తువు తీసుకొనుట.

2)సొమ్ముకు బదులు సొమ్ము తీసుకొనుట.

**వ్యాపార విధానములు:**

1)నోటితో పలుకుట.

2)దానిని నిర్వ ర్తించుట.

3)నోటితో దానిని పలుకుట మరియు నిర్వర్తించుట.

**<u>వ్యాపార నిబంధనములు:</u>**

1)అమ్మేవారు కొనే వారు ఇద్దరూ దానిని అంగీకరించవలెను.

2)అమ్మేవారు కొనేవారు ఇద్దరికీ అమ్మే హక్కు కొనే హక్కు ఉండాలి.

3)అమ్మేవారు దాని యజమాని అయి ఉండవలెను. లేక యజమాని పరిమితి పొంది ఉండవలెను.

4)అమ్మబడే వస్తువు అనుమతించబడినదై ఉండవలెను.

5)అమ్మబడిన వస్తువు ఇచ్చివేసే శక్తి కలిగి ఉండవలెను.

6)ధర మరియు వస్తువు రెండూ తెలిసినవై ఉండవలెను.

**నివారించబడిన వ్యాపారము : (ధర్మ సమ్మతము కాని వ్యాపారము)**

1) తన సోదరుడు కొనే దానిని తాను కూడా పోయి (ఎక్కువ సొమ్ము ఇచ్చి) కొనుటకు ప్రయత్నించుట.

2)అమ్మిన వస్తువును మరల అమ్ముట.

3)కొనుటకు కాకుండా ధరను పెంచుటకు వస్తువు ధరను పెంచుట.

4) వ్యాపారులను బజారుకు చేరక ముందే వారి వద్దకు వెళ్ళి దాని ధరను మార్చి వేయుట.

5)తూకిన వస్తువులను తాను తీసుకోక ముందే అమ్ముట.

6) ఏదైనా వస్తువును కొంత కాలము కొరకు అమ్మి ఆ వస్తువును మరల తిరిగి దాని కంటే తక్కువకు కొనుట.

7) జుమా సలాహ్ యొక్క అజాన్ తర్వాత వ్యాపారము చేయుట.

*****